## రేపు 3 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల: TGPSC

TG: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు 3, ఈ నెలలో 5 నుంచి 6 ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు TGPSC ఛైర్మన్ వెంకటేశం తెలిపారు. ఇక నుంచి ప్రతి నెల 3 నోటిఫికేషన్లు రిలీజ్ అవుతాయన్నారు. 3,800 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఇందులో 1,393 బీట్ ఆఫీసర్ పోస్టులున్నాయని చెప్పారు. CBT విధానంలోనే పరీక్షలు ఉంటాయని, UPSC తరహాలో ప్రతిభా భారతిని తెస్తామని వెల్లడించారు.